నివేదించదగినది

భారత అత్యునత న్యాయస్థానం
క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నం. 1545/2023
(@ SLP (Crl.) నం. 400/2022 నుండి ఉద్భవించింది)

ప్రియాంక మిశ్రా మరియు ఇతరులు .... అప్పీలుదారులు

వర్సెస్

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు మరొకరు .... ప్రతివాదులు

A1: ప్రియాంక మిశ్రా
A2: నిషా @ సుర్సర్ దేవి
A3: పుష్పేంద్ర మిశ్రా

R1: మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
R2: నికిత

తీర్పు

అహసనుద్దీన్ అమానుల్లా, న్యాయమూర్తి.

1. ఇరుపార్టీల తరపున న్యాయవాదుల వాదనలు విన్నాము.

2. అనుమతి మంజూరు చేయబడింది.

3. ప్రస్తుత అప్పీలు, మధ్యప్రదేశ్ హైకోర్టు, గ్వాలియర్‌లోని ధర్మాసనం (ఇకపై "హైకోర్టు"గా సూచించబడుతుంది) మిస్లేనియస్ క్రిమినల్ కేసు నెం.6054/2019 లో జారీ చేసిన 30.04.2019 తేదీనాటి తుది తీర్పు మరియు ఉత్తర్వుకు (ఇకపై దీనిని "ఆక్షేపిత తీర్పు" అని సూచించబడుతుంది) వ్యతిరేకంగా నిర్దేశించబడింది, దాని ద్వారా అప్పీలుదారులు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 (ఇకపై "కోడ్"గా సూచిస్తారు)లోని సెక్షన్ 482 పిటిషన్ వేసి, మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ జిల్లా P.S. మహిళా ఠాణాలో నమోదైన క్రైమ్ నెం.139/2018 అనే ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు(FIR) ను రద్దు చేయాలనే అభ్యర్థన కొట్టివేయబడినది.

వాస్తవిక కోణం

4. మన ముందు ఉన్న అప్పీలుదారులు వరుసగా, ప్రతివాది నెం.2 యొక్క వదిన, అత్తగారు మరియు మామగారు. ప్రతివాది నెం.2 పోలీసులకు సమర్పించిన ఫిర్యాదు ప్రకారం, అప్పీలుదారులు మరియు ప్రతివాది నెం.2 యొక్క భర్తను, భారతీయ శిక్షాస్మృతి, 1860 (ఇకపై "IPC" అని పిలుస్తారు) లోని సెక్షన్ 498–A మరియు సెక్షన్ 34 మరియు వరకట్న నిషేధ చట్టం (ఇకపై "చట్టం" అని పిలుస్తారు)లోని సెక్షన్ 4 కింద శిక్షించదగిన నేరాలకు నిందితులుగా చేర్చబడ్డారు. ఆరోపణల ప్రకారం, అప్పీలుదారులు మరియు ఇతర కుటుంబ సభ్యులతో సహా నిందితులు INR 50,00,000/– (రూ. యాభై లక్షలు) నగదు మరియు పదిహేను తులాల బంగారు ఆభరణాలను డిమాండ్ చేశారు. ఫిర్యాదు ప్రకారం, ప్రతివాది నెం.2, 03.02.2014 తేదీన మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో అప్పీలుదారులు నెం.2 & 3 కుమారుడితో వివాహం జరిగింది. నిందితులు–అప్పీలుదారులు యొక్క డిమాండ్ మేరకు, ప్రతివాది నం.2 యొక్క తండ్రి, సుమారు INR 5,00,000/–(రూ. ఐదు లక్షలు) నగదు, పదిహేను తులాల బంగారు ఆభరణాలు, భర్త కోసం INR 50,000/– విలువైన డైమండ్ రింగ్, INR 60,000/– విలువైన బట్టలు, గృహోపకరణాలు తీసుకొన్నది కాకుండా మొత్తం INR 30,00,000/– (ముప్పై లక్షలు) వివాహ కార్యక్రమాలలో ఖర్చు చేయబడింది.

5. వివాహమైన తర్వాత, అప్పీలుదారులు ప్రతివాది నం.2 ను వరకట్నం డిమాండ్ చేస్తూ శారీరకంగా మరియు మానసికంగా వేధించడం ప్రారంభించారని మరియు ఆమె భర్త కు INR 1,00,00,000/– (ఒక కోటి రూపాయలు) కట్నంగా వచ్చేది అని ఆమెను తిట్టడం ప్రారంభించారని ఆరోపించారు. 2014, ఏప్రిల్ లో ప్రతివాది నెం.2కు తెలంగాణలోని హైదరాబాద్ లో ఉద్యోగం వచ్చిందని, అక్కడ తన భర్త ఉద్యోగం చేస్తున్నాడని, అక్కడే ఆమె గర్భం దాల్చిందని పేర్కొన్నారు. బిడ్డ పుడితే ఖర్చులు పెరుగుతాయని, అప్పీలుదారులు మరియు ప్రతివాది నం.2 యొక్క భర్త, ఆమెను దుర్భాషలాడడం ప్రారంభించారని మరియు ప్రతివాది నెం.2 యొక్క తండ్రి వారిని ఇప్పటికే మోసం చేశారని నిందించారని, నిందితుడు, మరియు ఇతర వ్యక్తులు, హైదరాబాద్‌లో ప్రతివాది నం.2కి బలవంతంగా అబార్షన్ చేయించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి, మరియు అప్పీలుదారు నెం.1 నిశ్చితార్థం జరగాల్సి ఉండగా, అప్పీలుదారులు మళ్లీ ఆమెను వేధించడం ప్రారంభించారు మరియు మార్చి, 2016 లో ఆమె తండ్రి, ఆమెను తన తల్లిదండ్రుల ఇంటికి తీసుకెళ్లాడు.

6. ఏప్రిల్, 2014లో హైదరాబాద్‌కు వెళ్లిన తర్వాత, ప్రతివాది నెం.2 మరియు ఆమె భర్త ఏప్రిల్–సెప్టెంబర్, 2014 మధ్య హైదరాబాద్‌లో పనిచేసి నివసించారు మరియు ఆ తర్వాత ఆమె భర్త

ఒక అసైన్‌మెంట్ కోసం లండన్‌కు వెళ్లిపోయారు, మరియు ఆ తర్వాత, డిసెంబర్, 2014 లో మాత్రమే ఆమె లండన్ కు వెళ్లింది. ఆ తర్వాత, ప్రతివాది నెం.2 భర్తకు మార్చి, 2015లో స్వీడన్‌లో ఉద్యోగం వచ్చింది మరియు భార్య/ప్రతివాది నం.2 మే, 2015లో అతనితో కలిశారు.

7. ఆ తర్వాత, ప్రతివాది నెం.2, ఆమె భర్త మరియు అప్పీలుదారులకు వ్యతిరేకముగా క్రిమినల్ కేసు నమోదు చేసింది. తక్షణమే, అప్పీలుదారులు సెక్షన్ 482 కింద కేసును రద్దు చేయాలని కోరుతూ, మిస్ లేనియస్ క్రిమినల్ కేసు నెం.6054/2019 ద్వారా మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.

అప్పీలుదారుల సమర్పణలు:

8. స్వీడన్‌లో ఇప్పటికే విడాకుల కేసు నమోదు చేయబడిందని అప్పీలుదారు తరపు న్యాయవాది సమర్పించారు. ఆమె 03.02.2014న వివాహం అయి, 2014, ఏప్రిల్ లో హైదరాబాద్ కు వచ్చి భర్తతో కలిసి నివసిస్తూ అక్కడే పనిచేస్తుండటంతో, ప్రతివాది నెం.2 వైవాహిక బంధముతో నివసించడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మార్చి, 2015 లో ప్రతివాది నెం.2 యొక్క భర్త స్వీడన్ కు వెళ్ళాడు మరియు మే, 2015 లో, ఆమె కూడా స్వీడన్ లో అతనితో కలిసింది.

9. అప్పీలుదారు నెం.2 & 3 మధ్యప్రదేశ్‌లోని రేవాలోని వివాహ గృహములో చాలా తక్కువ కాలము ఉన్నారని, అప్పీలుదారు నెం.3 రాయ్‌గఢ్‌లో పనిచేస్తున్నందున మరియు అతని భార్య (అప్పీలుదారు నెం.2)తో కలిసి కంపెనీ వసతి గృహంలో నివసిస్తున్నారని సమర్పించారు మరియు అప్పీలుదారు నెం.1 విప్రో ఇన్ఫోటెక్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేస్తూ పూణేలో పనిచేస్తున్నారు.

10. అప్పీలుదారులపై నిర్దిష్టమైన ఆరోపణలు లేవని న్యాయవాది వాదించారు. అంతేకాకుండా, ప్రతివాది నెం.2, హైదరాబాద్‌లో తన భర్తతో కలిసి నివసించి, గర్భవతి అయినందున, భార్యాభర్తల మధ్య సత్సంబంధాలు ఉన్నాయని చెప్పడం జరిగింది. హైదరాబాద్ లో బలవంతంగా అబార్షన్ చేయించారని ఆరోపణ పూర్తిగా అవాస్తవమని, ఒకవేళ నిజంగా ఇంత తీవ్రమైన సంఘటన జరిగి ఉంటే, ప్రతివాది నెం.2/ఆమె కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఏదో ఒక అథారిటీ ముందు ఫిర్యాదు చేసి వుండేవారని పేర్కొన్నారు. ఉద్యోగం పొందిన తర్వాత, ప్రతివాది నెం.2ను తన భర్తతో పాటు స్వీడన్ కు రావాలని కోరారు. అక్కడ నివసించినప్పుడు

కూడా ఆమెకు తన భర్తపై మరియు అప్పీలుదారులపై ఎటువంటి ఫిర్యాదు లేదని సూచిస్తుంది. అప్పీలుదారులు ఏ సమయంలోను దంపతుల వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించలేదని సమర్పించారు.

11. ప్రతివాది నం.2 మరియు ఆమె భర్త 09.07.2018న స్వీడన్‌లోని స్టాక్‌హోమ్‌లో విడాకులు కోరుతూ దరఖాస్తు చేసుకున్నారని న్యాయవాది సమర్పించారు. స్వీడన్ నుంచి భారత్ కు తిరిగి వచ్చిన ప్రతివాది నెం.2 విడాకుల కేసును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కుటుంబ సభ్యులందరిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని భర్తను మరియు అప్పీలుదారులను బెదిరించడం ప్రారంభించిందని, ప్రతివాది నెం.2 యొక్క భర్త 18.09.2018న పోలీసు సూపరింటెండెంట్, గ్వాలియర్ కు ఫిర్యాదు చేశారని, ఆ తర్వాతే, 3 రోజుల పిదప 22.09.2018 న ప్రతివాది నెం.2 తన ఫిర్యాదును సమర్పించారని, ఆ విషయాలు రుజువు చేస్తు అని వాదించారు.

12. ప్రతివాది నెం.2, పోలీసుల ముందు సెక్షన్ 161 కింద, మేజిస్ట్రేట్ ముందు సెక్షన్ 164 కింద ఇచ్చిన వాంగ్మూలాల్లో ఉన్న వ్యత్యాసాలను న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు, తన తండ్రి, తనను తల్లిదండ్రుల ఇంటికి తీసుకువచ్చారని ఆమె పేర్కొంది, అయితే, మేజిస్ట్రేట్ ముందు ఇచ్చిన వాంగ్మూలంలో, నిందితులు తనను బలవంతంగా తన తల్లిదండ్రుల ఇంటికి పంపారని ఆమె పేర్కొంది.

13. ఫిర్యాదుదారు/ప్రతివాది నం.2 స్వీడన్‌లో నివసిస్తోంది మరియు ఆమె కలిగిన గాయం లేదా ఏదైనా హాని సంబంధించి, కేసు-డైరీతో ఎటువంటి పత్రాలు జతచేయబడలేదని సెషన్స్ జడ్జి, గ్వాలియర్ 26.11.2018 తేదీనాటి జారీ చేసిన ఉత్తర్వు లో గుర్తించబడిందని దాని ద్వారా అప్పీలుదారులకు ముందస్తు బెయిల్ మంజూరు చేయబడిందని,గౌరవ న్యాయవాది తెలియ చేసినారు

14. ***రాజేష్ శర్మ వెర్సస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్***, (2018) 10 SCC 472 ని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చి దానిపై ఆధారపడినారు, దానిలో IPC సెక్షన్ 498-A దుర్వినియోగాన్ని పరిగణనలోకి తీసుకుని, కోర్టు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత కేసులో వాటిని పాటించడం లేదని విన్నవించారు.

15. FIR మరియు చార్జిషీట్ను, దానికి అనుబంధంగా ఉన్న పత్రాలను పరిశీలిస్తే, వాటి లోని అభియోగాలపై ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలు/సరియైనవిగా హాజరు పరచలేదని,

ప్రస్తుత క్రిమినల్ ప్రాసిక్యూషన్ యొక్క చట్ట ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని వెల్లడైందని, పేర్కొన్నారు.

ప్రతివాది నం.2 ద్వారా సమర్పణలు

16. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన ప్రతివాది నెం.2 తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, దర్యాప్తులో ఆరోపణలు రుజువయ్యాయని, అప్పీలుదారులతో సహా నిందితులందరిపైనా మేజిస్ట్రేట్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. ***హరియాణా రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ భజన్ లాల్,*** **1992 Suppl. (1) SCC 335** తీర్పుపై ఆధారపడి, ఈ కోర్టు దృష్టి సారించాలని, దానిప్రకారం, FIR ను పరిశీలించి, దరఖాస్తుదారులపై ప్రాథమికంగా ఎటువంటి కేసు రుజువు చేయలేదని చెప్పలేమని, దర్యాప్తు దశలో, ఆరోపణల యొక్క వాస్తవికతను పరిగణనలోకి తీసుకోలేమని వాదించారు, దానిని ట్రయల్ కోర్టు ముందు ప్రవేశపెట్టాల్సిన సాక్ష్యాల ద్వారా రుజువు చేయొచ్చు అని వాదించారు.

17. ***పవన్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హరియాణా,*** **(1998) 3 SCC 309** కేసులో తీర్పుపై కూడా ఆధారపడ వలసి ఉంది. పేరాగ్రాఫ్ 18 లో, వివాహమైన మరుసటి తేదీ నుండి, వస్తువుల డిమాండ్ ను తీర్చకపోవడం వల్ల, భార్యను పదేపదే తిట్టడం, దురుసుగా ప్రవర్తించడం మరియు మానసికంగా హింసించడం మరియు హేళనగా పిలవడం ద్వారా మానసికంగా హింసించడం కంటే ఏ వధువు కైనా ఇంతకంటే మానసిక హింస, వేధింపులు ఉండవు అని, కోర్టు గమనించింది. ***మహేంద్ర కెసి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక,*** **(2022) 2 SCC 129** పై కూడా ఇదే విధమైన నమ్మకాన్ని ఉంచారు. అందులో కోడ్ యొక్క సెక్షన్ 482 ప్రకారం, ఫిర్యాదులోని ఆరోపణ(లు) యథాతథంగా ఉన్నాయా, వాటిని జోడించకుండా లేదా పక్కదారి పట్టించకుండా, ఆరోపించబడిన నేరం(లు) యొక్క అంశాలను ప్రాథమికంగా రుజువు చేస్తాయా లేదా అనేది హైకోర్టు నిర్ధారించాల్సిన పరీక్ష అని పేర్కొన్నారు.

18. హైకోర్టు ఆరోపణల వాస్తవికతను పరీక్షించదు లేదా న్యాయమూర్తిగా విచారణను నిర్వహించరు అని పేర్కొన్నారు. అదేవిధంగా, ***సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వెర్సస్ A రవిశంకర్ ప్రసాద్,*** **(2009) 6 SCC 351**లో తీర్పు గురించి ప్రస్తావించబడింది. అందులో, కేసు విచారణ అంతిమ దశలో ఉన్నప్పటికీ, హైకోర్టు అభియోగాలను రద్దు చేసింది. అది కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంటూ, హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ కోర్టు రద్దు చేసింది.

19. *ఎస్ మహబూబ్ బాషా వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక*, (2014) 10 SCC 244లో 8వ పేరాలో భార్యపై జరిగిన క్రూరత్వానికి సంబంధించిన కేసులో, నిందితుడి యొక్క నేరాన్ని రుజువుకు తీసుకురావడానికి, స్వతంత్ర సాక్షులను విచారించాల్సిన అవసరం లేదని, ఎందుకంటే ఇలాంటి దుర్మార్గాలు, క్రూరత్వం తలుపులు మూసి లోపల జరుగుతాయని, అక్కడ ఏ ఒక్క సాక్షిని ఆశించలేము,అందులో కూడా స్వతంత్ర సాక్షి చాలా అరుదు, అని న్యాయవాది వాదించారు.

20. రూపాలీ దేవి వెర్సస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్, (2019) 5 SCC 384 [ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం యొక్క నిర్ణయం లో, (ఇక్కడ మనలో ఒకరైన సంజయ్ కిషన్ కౌల్, J. కూడా కోరమ్‌ను ఏర్పాటు చేశారు), పేరా 16పై ఆధారపడటం జరిగింది, అందులో ఈ న్యాయస్థానం అంగీకరించింది:

> "16. అందువల్ల, భర్త లేదా అతని బంధువులు చేసిన క్రూర చర్యల కారణంగా భార్య వైవాహిక గృహం నుండి వెళ్లిపోయిన తర్వాత లేదా తరిమివేయబడిన తర్వాత, ఆశ్రయం పొందే ప్రదేశంలోని న్యాయస్థానాలు వాస్తవ పరిస్థితిపై ఆధారపడి, శిక్షాస్మృతిలోని సెక్షన్ 498-A కింద నేరాలకు పాల్పడినట్లు ఆరోపిస్తూన్న ఫిర్యాదును స్వీకరించే అధికార పరిధిని కలిగి ఉంటాయని మేము భావిస్తున్నాము."

విశ్లేషణ, తార్కికం మరియు ముగింపు:

21. ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఈ కోర్టు, అప్పీలుదారులకు సంబంధించినంత వరకు, ప్రశ్నార్థకమైన FIR కోర్టు ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని గుర్తించింది. కోడ్ లోని 161 మరియు 164 సెక్షన్ల కింద ప్రతివాది నెం.2, ఇతర సాక్షుల వాంగ్మూలాలతో సహా నమోదు చేయబడిన విషయాలను సాదాసీదాగా కానీ, జాగ్రత్తగా చదివినట్లయితే, అప్పీలుదారులకు సంబంధించిన ఆరోపణలు చాలా వింతగా ఉన్నట్లు అనిపిస్తాయి మరియు అవి విశ్వాసాన్ని ప్రేరేపించలేవు. ప్రతివాది నెం.2 వివాహం జరిగిన తేదీ నుంచి మూడు వారాల కంటే తక్కువ కాలం వైవాహిక గృహంలో నివసించి, ఆ తర్వాత, భర్తతో కలిసి కొంతకాలం హైదరాబాద్ లో నివసించి, చివరకు లండన్ మరియు ఆ తర్వాత, స్వీడన్ కు వెళ్లిందని వాస్తవాలు పూర్తిగా రుజువు చేస్తున్నాయి. తదనంతరం, భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, ప్రతివాది నం.2, ప్రశ్నార్థకమైన క్రిమినల్ కేసును దాఖలు చేశా . ఇందులోని అప్పీలుదారులకు సంబంధించినంతగా, ఇది ప్రతీకార ఎత్తుగడగా మేము భావిస్తున్నాము.

22. ఈ తరుణంలో, స్వీడన్ లో ఒకసారి ప్రతివాది నెం.2 తన భర్తతో కలిసి నివసిస్తున్నప్పుడు, విడాకుల పిటిషన్ దాఖలైందని, స్వీడన్ నుంచి వచ్చిన తర్వాత ప్రతివాది నెం.2 వైవాహిక గృహాన్ని సందర్శించే సందర్భం లేదని, అక్కడ చాలా తక్కువ మంది నివసిస్తున్నారని గమనించాలి.

23. అంతేకాక, ప్రతివాది నెం.2 యొక్క భర్త తన ఫిర్యాదు చేయడానికి 3 రోజుల ముందు, భర్త మరియు అతని కుటుంబ సభ్యులను ఇరికించేందుకు, ప్రతివాది నెం.2 నుండి బెదిరింపు వచ్చినట్లు గ్వాలియర్ పోలీసు సూపరింటెండెంట్ కు ఇమెయిల్ ద్వారా ఫిర్యాదును చేయడం, తక్షణం అప్పీలుదారులపై కనీసం అభియోగాలు మోపాలని, ఒక నిరంతర ఆలోచన అని స్పష్టంగా సూచిస్తుంది. ప్రతివాది నెం.2 ఉదహరించిన ఉదాహరణలలోని సూత్రాలు క్షేత్రస్థాయిని కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుత వాస్తవిక పరిస్థితిలో అవి ఆమెకు సహాయపడతాయో లేదో చూడటం సముచితం. దీనికి సమాధానం ప్రతికూలముగా ఉంది.

24. ***కహ్కాషన్ కౌసర్ అలియాస్ సోనమ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్,*** **(2022) 6 SCC 599**,లో వివిధ పూర్వపు తీర్పులను మరియు పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత, ఫిర్యాదుదారు–భార్య యొక్క అత్తమామలపై క్రిమినల్ కేసును కొట్టివేయాలన్న అభ్యర్థనను తిరస్కరించడం సమంజసం కాదని ఈ కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో పేర్కొంది. అ కేసులో అప్పీలుదారులపై నమోదైన FIRను రద్దు చేయడం ద్వారా అప్పీల్‌కు అనుమతిస్తు క్రిందివిదంగా వివరించింది.

> *"21. అందువల్ల, సంబంధిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, అప్పీలుదారు–నిందితుడికి ఎటువంటి నిర్దిష్ట పాత్ర లేనప్పుడు, అప్పీలుదారులు విచారణ యొక్క కష్టాలను అనుభవించవలసి వస్తే అది అన్యాయమవుతుంది, అంటే సాధారణ మరియు ఫిర్యాదుదారుని భర్త యొక్క బంధువులు విచారణను బలవంతం చేసే పరిస్థితిలో ఆరోపణలు వ్యక్తమవుతాయి. చివరికి నిర్దోషిగా బయటపడటానికి దారితీసే క్రిమినల్ విచారణ కూడా నిందితులపై తీవ్రమైన మచ్చలను కలిగిస్తుంది, కాబట్టి అటువంటి చర్యను నిరుత్సాహపరచాలి, ఈ న్యాయస్థానం వివిధ సందర్భాలలో ఎత్తిచూపింది."*
>
> (ప్రాధాన్యత ఇవ్వబడింది)

25. మేము పైన పేర్కొన్న అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాము. ప్రస్తుత కేసు సందర్భంలో, వాస్తవాలు ***కహకాషన్ కౌసర్*** (సుప్ర)లో పొందిన స్థితిని పోలి ఉన్నాయి. పైన జరిగిన చర్చల దృష్ట్యా, అప్పీలుదారులను చికాకు కలిగించే మరియు అనవసరమైన క్రిమినల్ ప్రాసిక్యూషన్ నుండి మరియు అంతిమ విచారణ యొక్క కఠినతలకు గురికాకుండా రక్షించాలని, ఈ కోర్టు దృఢమైన అభిప్రాయం కలిగి ఉంది.

26. అప్పీల్ అనుమతించబడింది. మేము ఈ ప్రాసిక్యూషన్ ను మొగ్గలోనే తుంచేశాము. అందుకనుగుణంగా, ఆ ఆక్షేపిత తీర్పు పక్కన పెట్టడానికి అర్హమైనది, తద్వారా దానిని రద్దు చేయడమైనది. అప్పీలుదారుల మీద గ్వాలియర్ జిల్లా, పోలీస్ స్టేషన్ మహిళా ఠాణాలో నమోదైన FIR క్రైమ్ నెం. 139/2018 రద్దు చేయబడింది. అప్పీలుదారులకు సంబంధించిన ఏదైనా తదనంతర పర్యవసానాలువుంటే అవి చట్టం దృష్టిలో మరుగున పడతాయి.

27. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఏవైనా, పరిగణనలోకి తీసుకొనబడవు మరియు రికార్డుకు పంపబడతాయి. ఖర్చులు సులభతరం చేయబడ్డాయి.

28. ప్రతివాది నెం.2, తదుపరి అఫిడవిట్ ద్వారా, స్వీడిష్ ప్రాసీడింగ్‌లలో తరువాత జరిగిన పరిణామాలను, మా దృష్టికి తీసుకురావాలని కోరింది. దాని గురించి ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయకుండా, ఈ తీర్పు ప్రతివాది నెం.2 భర్తకు వ్యతిరేకంగా భారతదేశం లేదా స్వీడన్ లో ఇతర చట్టబద్ధమైన పరిష్కారాలను అనుసరించకుండా నిరోధించదని మేము స్పష్టం చేస్తున్నాము.

.....
[సంజయ్ కిషన్ కౌల్, న్యాయమూర్తి]

.....
[అహసనుద్దీన్ అమానుల్లా, న్యాయమూర్తి]

న్యూఢిల్లీ;
మే 8, 2023